మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి

మామడ, ఫిబ్రవరి 23 : వేసవి దృష్ట్యా నర్సరీల్లో పెంచుతున్న మొక్కలపై ప్రత్యేక దృష్టిపెట్టి, క్రమం తప్పకుండా నీరు అందించాలని ఎంపీడీవో సుశీల్‌రెడ్డి అన్నారు. మండంలోని బండల్‌ఖానాపూర్, పొన్కల్, కమల్‌కోట్ గ్రామాల్లోని నర్సరీలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అజీత, సాయిక్రిష్ణారెడ్డి, నవీన్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ గంగముత్యం, మంజుల ఉన్నారు.

సీతారాముల కళ్యాణం

సారంగాపూర్, ఫిబ్రవరి 23 : మండలంలోని జామ్ గ్రామంలో పట్టాభి రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం సీతారాముల కళ్యాణాన్ని వీడీసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అవధాని వేద పాఠశాల ఆచార్యులు దుద్దిళ్ల మనోహరశర్మ, అవధాని ప్రతిష్ఠాపన ఆచార్యులు ముద్దు ధీరజ్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకుడు తిరునగరి రామకృష్ణ స్వామి ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం, సీతారాముల పట్టాభిషేకం, నిత్యారాధన, వాసుదేవ పుణ్యాహవాచనం కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల భక్తులు తరలివచ్చి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వీడీసీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

దస్తురాబాద్, ఫిబ్రవరి 23 : మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో రమేశ్ సూచించారు. మండలంలోని భూత్కూర్ నర్సరీని శుక్రవారం ఎంపీడీవో పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలం ప్రారంభవుతున్నందున మొక్కలు వాడిపోకుండా రోజూ నీరందించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి అనిల్ తదితరులు ఉన్నారు.

కాన్ఫరెన్స్ వార్షికోత్సవానికి వైద్యులు

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 23 : ఈ నెల 22 నుంచి 25 వరకు ఢిల్లీలో నిర్వహిస్తున్న అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్ ఆఫ్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్ జాతీయ 79వ వార్షికోత్సవానికి జిల్లా కేంద్రానికి చెందిన నిర్మల్ చాప్టర్ అధ్యక్షుడు దామెర రాములు, ప్రధాన కార్యదర్శి చింతపండు రవికుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధునాతన ఔషధాలు, వైద్యంలో అధునాతన మెలకువలు గురించి చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. నిర్మల్ నుంచి జాతీయ కాన్ఫరెన్స్‌కు హాజరవడం గర్వంగా ఉందన్నారు.

విద్యార్థులకు స్టడీమెటీరియల్

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 23 : మండలంలోని వడ్యాల్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యులు శుక్రవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఏడీసీసీ బ్యాంక్‌లో జనరల్ మేనేజర్‌గా పనిచేసి రిటైర్డ్ అయిన అట్ల లింగారెడ్డి 58 మంది విద్యార్థులకు తన సొంతం రూ.17 వేల విలువ గల స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నల్ల పురుషోత్తం రెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్ రెడ్డి, సాయిబాపురెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మౌళిక సదుపాయాల కల్పనకు కృషి

దస్తురాబాద్, ఫిబ్రవరి 23 : గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎంపీపీ సింగరి కిషన్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, ఎంపీడీవో రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ చుంచు వెంకన్న, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, బీజేపీ మండలాధ్యక్షుడు కొడిమెల లక్ష్మణ్, నాయకులు గాజర్ల రాజేశం, అర్గుల రాజమల్లయ్య, తిరుపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి సన్మానం

భైంసా, ఫిబ్రవరి 23: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్ సిబ్బందిని సన్మానించారు. ఆస్తిపన్ను, నల్లాబిల్లు రోజుకు రూ.25 వేలు కలెక్షన్ చేయాల్సి ఉండగా రూ.70 వేలు చేయడంతో పూలమాల శాలువాతో సత్కరించినట్లు ఆయన తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

పొరపాట్లతో 'ఉపాధి'ని ఆబాసు పాలుచేయొద్దు

- డీఆర్డీవో విజయలక్ష్మి

కుభీర్, ఫిబ్రవరి 23 : ఎంబీ రికార్డుల్లో, మస్టర్లపై వైట్నర్ పూయడం, రికార్డుల నిర్వహణ సరిగా చేయకపోవడం, రోజ్గార్ దివస్ నిర్వహించక పోవడం, వర్క్ డిమాండ్స్ పెట్టకపోవడం, డెత్ అండ్ డబుల్ పేర్లు తొలగించకుండా ఉపాధిహామీ పథకాన్ని ఆబాసు పాలు చేయకూడదని డీఆర్డీవో విజయలక్ష్మి ఈజీఎస్ సిబ్బందిని హెచ్చరించారు. కుభీర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎంపీపీ తూం లక్ష్మి అధ్యక్షతన ఉపాధిహామీ 14వ విడుత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023 వరకు మండలంలోని 41 జీపీల్లో ఈ పథకం కింద సుమారు రూ.6కోట్ల 35లక్షల, 18వేల 548 నిధులు వెచ్చించి చెరువుల్లో పూడిక తీత, నీటి నిల్వ కందకాలు, భూమి చదును, కూలీలకు పనులు, మొక్కలు నాటడం, సీసీ రోడ్లు, ఇంకుడు గుంతలుతో పాటు పలు పనులను చేపట్టారు. దీనిపై జరిగిన ప్రజావేదికలో పంచాయతీల్లో ఇష్టానుసారంగా మస్టర్ల నిర్వహణ, పనులకు వెళ్లకున్నా చెల్లింపులు, సామాజిక తనిఖీ బృందాలు నివేదికల్ని తయారు చేసి ప్రజావేదికలో అధికారుల సమక్షంలో వెల్లడించాయి. రూ.77 లక్షల మెటీరియల్ పేమెంట్‌లో అధికారులు, ఎఫ్ఏలు, టీఏల నుంచి రూ.2లక్షల11వేల 193ల రికవరీకి ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఎస్సార్పీ సాంబశివచారి, హెచ్చార్ సుధాకర్, ఏవీఓ లక్ష్మయ్య, అంబుడ్స్‌మన్ నవీన్, వైస్ ఎంపీపీ మోహియొద్దీన్, ఎంపీడీవోలు శ్రీనివాస్, రమేశ్, ఏపీవో రాథోడ్ హరిలాల్, నాయకులు తూము రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహాన్, టీఏలు, ఎఫ్ఏలు, జేపీఎస్‌లు, ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

మామడ : మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

విద్యార్థులకు ఓటుపై అవగాహన

కుంటాల, ఫిబ్రవరి 23 : విద్యార్థులే అంబాసిడర్‌గా మారి ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని డీఆర్డీవో సూచించారు. కల్లూరులోని వాసవి డిగ్రీ కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడారు. జిల్లాలో ఓటర్లలో చైతన్యం పెంచేందుకే ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో రాబోయే ఎన్నికల్లో అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి, ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌లు బోయి సాయిలు, శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 23 : ఆర్థికంగా వెనుకబడ్డ కుటుంబాలకు చేయూతనందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ అన్నారు. పట్టణంలోని చైన్‌గేట్ బాలాజీ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం ఈ పథకంపై నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పథకం ద్వారా అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం బ్యాంక్ ద్వారా అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇండస్ట్రియల్ అధికారి నర్సింహారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

మామడ, ఫిబ్రవరి 23 : ప్రతి గ్రామంలో వంద శాతం ఇంటి పన్ను గడువులోగా వసూలు చేయాలని డీఎల్పీవో రమేశ్ అన్నారు. మామడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వకర్మ దరఖాస్తుల పరిశీలన పంచాయతీ కార్యదర్శులు వేగవంతం చేయాలన్నారు. నర్సరీల నిర్వహణ సక్రమంగా ఉండాలని, వంద శాతం మొక్కలు బతికేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, ఎంపీవో గోవర్ధన్, ఏపీవో శివాజీ, కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

మట్లాడుతున్న డీఎల్పీవో రమేశ్

ఎంపీడీవో కార్యాలయ తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో గోవింద్

దస్తురాబాద్, ఫిబ్రవరి 23 : దస్తురాబాద్‌మండల ప్రజా పరిషత్ కార్యాలయాలన్ని శుక్రవారం డిప్యూటీ సీఈవో శంకర్‌తో కలిసి జడ్పీ సీఈవో గోవింద్ సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయలంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని సూచించారు. రికార్డుల నమోదులో నిర్లక్ష్యం చేయవద్దని సిబ్బందికి సూచించారు. మండల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మొదటిసారిగా మండలానికి వచ్చిన ఆయనను ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింగరి కిషన్, వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, సూపరింటెండెంట్ గోపాల్ కిషన్, జూనియర్ అసిస్టెంట్లు నర్సయ్య, వై నర్సయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నందిత మృతి తీరని లోటు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 23 : కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపై పలువురు నేతలు సంతాపం తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువ నాయకురాలని కోల్పోవడం చాలా బాధాకరమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కృష్ణం రా జు, అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ తెలిపా రు.

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 23 : ఎమ్మెల్యే లాస్య నందిత మరణం రాష్ట్రానికి తీరని లోటని జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ పేర్కొన్నారు. రాష్ట్రం ఒక యువ నాయకురాలని కోల్పోయిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేటర్ నుంచి ఎమ్మెల్యేగా అంచెలంచెలుగా ఎదిగి, యువతకు ఆదర్శప్రాయంగా నిలిచారని పేర్కొన్నారు. ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

బీసీ సంక్షేమ సంఘం..

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 23 : ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపై తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కృష్ణంరాజు, అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. సీనియర్ నేత, దివంగత సాయన్న కూతురిగా రాజకీయ ఆరంగేట్రం చేసిన ఆమె, చిన్న వయస్సులోనే ఎమ్మెల్యేగా ఎన్నికై రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధకరమన్నారు. బీసీ వర్గాల అభ్యున్నతి కోసం సాయన్న బాటలో నడుస్తున్న తరుణంలో ఆమె మృతి బీసీ వర్గానికి తీరని లోటని పేర్కొన్నారు.

27న స్వర్ణోత్సవ ముగింపు

భైంసా, ఫిబ్రవరి 23 : పట్టణంలోని కేఎస్ గార్డెన్‌లో ఈ నెల 27న తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ స్వర్ణోత్సవ ముగింపు సభ ఉంటుందని వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం హరిత అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. బీడీ కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు చూపెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న జీవన భృతి నెలకు రూ.10 వేలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై విధించిన జీఎస్టీని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యవక్తలుగా ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షుడు ప్రదీప్, ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత హాజరుకానున్నారన్నారు. రాజేశ్, మహేందర్, రాజవ్వ తదితరులున్నారు.

జయప్రదం చేయండి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 23 : తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 25న నిర్వహించే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల హన్మంత్ తెలిపారు. ఈ సందర్భంగా మహాసభల నిర్వహణ పోస్టర్లు, కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో నిర్వహించే ఈ మహాసభలకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున కవులు, రచయితలు హాజరుకావాలని కోరారు. నాయకులు భీమేశ్, దేవుదావు, కామారాపు జగదీశ్వర్, లావణ్య, సంపత్, నగేశ్ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

డైరీ ఆవిష్కరిస్తున్న జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 23 : నిర్మల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం ఐఎన్‌టీయూసీ–3194 డైరీ, క్యాలెండర్‌ను జిల్లా సమీకృత అధికారుల కార్యాలయంలో శుక్రవారం డీఎంహెచ్‌వో ధన్‌రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్ గౌడ్, కార్యదర్శి కన్నయ్య, నాయకులు భోజారెడ్డి, రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి, సురేశ్‌రెడ్డి, పురుషోత్తం, శాంత, ఉమారాణి, సుమతి, నుస్రత్, శోభ, సునీత, గంగ, మురళి, రమణ, కార్యాలయ సూపరింటెండెంట్ పురుషోత్తమ్, సంతోష్, శేషు, మహేందర్ పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ నిరసన

భైంసా, ఫిబ్రవరి 23 : భైంసా పట్టణంలో శుక్రవారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన చేపట్టారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు మాట్లాడుతూ.. సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన బ్లాక్ డే పిలుపులో భాగంగా నిరసన చేపడుతున్నామని, దేశ సంపదను, సహజ వనరులను, ఆస్తులను ఆదాని అంబానీలకు బీజేపీ ప్రభుత్వం దోచిపెడుతున్నదని ఆరోపించారు. దేశంలో అన్నదాతలు అల్లాడిపోతుంటే మోదీ ప్రభుత్వంలో చలనం లేకపోవడం శోచనీయమన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు రాజేశ్, హరిత, ముత్తన్న, రాజన్న, ప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పెంబి, ఫిబ్రవరి 23 : పంజాబ్, హర్యాన రాష్ట్రాల్లో రైతులపై బీజేపీ ప్రభుత్వం పాశవికంగా కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు మంచికంటి లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలో ఉపాధి కూలీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కాల్పుల్లో బచిండా జిల్లాకు చెందిన యువరైతు మృతి చెందాడన్నారు. ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం కాదని, ఆయన వ్యవసాయ రంగంలో సూచించిన సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలన్నారు.

బోనాల జాతర

గజ్జలమ్మ బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

కుంటాల, ఫిబ్రవరి 23 : మండల కేంద్రంలోని గజ్జలమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో చివరి రోజు శుక్రవారం నిత్యనిధి, మహాపూర్ణ హారతి, కుంభాభిషేకం, బోనాల పండుగ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో తరలివచ్చి, అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ సమితి సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. భైంసా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అరుణ కుటుంబ సమేతంగా గజ్జలమ్మ దేవిని దర్శించుకున్నారు. ఆలయ సమితి సభ్యులు స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటానికి బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్క గజ్జారాం, జడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, మాజీ ఎంపీపీ భోజరామ్ పటేల్, ఎంపీటీసీ మధు, సొసైటీ మాజీ చైర్మన్ ఓం ప్రకాశ్ లడ్డా, శంకర్ చంద్రే, మోతీలాల్, మగ్గిడి దిగంబర్, జుట్టు దయాకర్, నరేందర్, మహేశ్, సయ్యద్ ఖలీం తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

భైంసాటౌన్, ఫిబ్రవరి 23 : మండలంలోని తిమ్మాపూర్, వానల్‌పాడ్ గ్రామాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. కుంటాల మండలం కల్లూరు నుంచి ఉంబిరి సాయన్న, సత్యం సాయన్న తిమ్మాపూర్ గ్రామానికి బైక్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో మూలమలుపు వద్ద నిర్మల్ వైపు నుంచి వస్తున్న కారు వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో వారికి తీవ్రగాయాలయ్యాయి. అలాగే వానల్‌పాడ్ వద్ద బైక్‌పై నిర్మల్ వైపు నుంచి భైంసాకు వస్తున్న అభిలాష్, ఆనంద్ బ్రిడ్జిని ఢీ కొట్టడంతో అభిలాష్ తలకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించి చికిత్స కోసం భైంసా ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

విజయవంతం చేయండి

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 23 : తెలంగాణ రచయితల వేదిక ఎనిమిదో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని నిర్మల్ జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల హనుమంతు అన్నారు. ఈ నెల 25న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగే ఈ మహాసభల కరపత్రాలు, గోడప్రతులను పట్టణంలోని విజయ పాథలాజొకిల్ లేబరేటరీ సమావేశ మందిరంలో శుక్రవారం ఆవిష్కరించారు. కోశాధికారి పోలీస్ భీమేశ్, సలహాదారు డాక్టర్ తుమ్మల దేవరావు, ఈసీ సభ్యులు కామారపు జగదీశ్వర్, సుమిత్ర, లావణ్య, సంపత్, నగేశ్ తదితరులున్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 23 : నిర్మల్ పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 34వ ఆలయ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహంతో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. పట్టణ సీఐ పురుషోత్తం చారి హాజరై, ఊరేగింపును ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి అశోక్, ఆకోజి కిషన్ తదితరులున్నారు.

గాడ్గే బాబా ఆశయాలను కొనసాగిద్దాం

భైంసా, ఫిబ్రవరి 23 : సంత్ గాడ్గే బాబాను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగిద్దామని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భైంసా అధ్యక్షుడు ప్రసంజీత్ హేమ్లే పేర్కొన్నారు. భైంసా రజక సంఘంలోని ధోబీ గల్లీలో శుక్రవారం రజక సంఘం, బీఎస్ఐ శాఖ ఆధ్వర్యంలో 148వ సంత్ గాడ్గే బాబా మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొప్ప సామాజిక సంఘ సంస్కర్త అయిన సంత్ గాడ్గేబాబా స్వచ్ఛత, కుల నిర్మూలనపై సమాజంలో చైతన్యం కల్పించాడన్నారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భైంసా రజక సంఘం సొసైటీ సభ్యులు భూమన్న, భీమేశ్, సాయికిరణ్, శంకర్, సాయినాథ్, ముత్యం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకం

తానూర్, ఫిబ్రవరి 23 : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని తహసీల్దార్ లింగమూర్తి అన్నారు. శుక్రవారం తానూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదుకావడంతోపాటు ఎన్నికల్లో తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కు ద్వారా ఎంతో పారదర్శకంగా మనల్ని పరిపాలించే నాయకులను ఎన్నుకోగలుగుతామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గంగయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీవో మోహన్‌సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాలోడ్ సాయిబాబు, ఆర్ఐ మోహన్‌సింగ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి ముగింపు



పూజలు చేస్తున్న భక్తులు

నర్సాపూర్(జీ), ఫిబ్రవరి 23 : మండల కేంద్రంలో వారం రోజులుగా కొనసాగుతున్న రథసప్తమి వేడుకలు శుక్రవారం ముగిశాయి. తాళసప్తలో భాగంగా అభిషేకం, సింధూర అర్చన, గోపాల కలువలు, చిన్ని కృష్ణుడితో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని పండితులు నరహరి శర్మ ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్న రామయ్య, తాజా మాజీ సర్పంచ్ రాంరెడ్డి, నాయకుడు కొంద్ర రమేశ్, ప్యాట్ల రాజారెడ్డి, నిమ్మ రాములు, సాయి కృష్ణ, బొల్లి గంగారాం, దృపత్ రెడ్డి, ప్రవీణ్, భోజారెడ్డి, రవికుమార్, శ్రీధర్ మహిళలు పాల్గొన్నారు.

భైంసా ఇన్‌చార్జి సీడీపీవోగా శ్రీమతి

భైంసా, ఫిబ్రవరి 23 : భైంసా ఇన్‌చార్జి సీడీపీవోగా శ్రీమతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీడీపీవోగా విధులు నిర్వహించిన నాగలక్ష్మి బదిలీ కావడంతో ఆమె స్థానంలో ఇన్‌చార్జి సీడీపీవోగా శ్రీమతి బాధ్యతలు చేపట్టారు.

ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలి

- డీపీఎం విజయలక్ష్మి

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 23 : మహిళా సంఘంలోని ప్రతి మహిళా సభ్యురాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డీపీఎం విజయలక్ష్మి అన్నారు. దిలావర్‌పూర్ ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం నర్సాపూర్(జీ), దిలావర్‌పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల ఏపీఎంలు, వీవోలకు దీదీ యాప్‌పై శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించారు. అనంతరం ఈ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా సంఘంలోని ప్రతి సభ్యురాలూ పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు సులోచనారెడ్డి, సునంద, సీసీలు ముత్యం, సాయన్న, సందేశ్, కోడే ముత్యం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సేవాలాల్ జాతర

దిలావర్‌పూర్ ఫిబ్రవరి 23 : మండలంలోని కాల్వ తండా గ్రామంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు జగదాంబా సేవాలాల్ జాతర నిర్వహిస్తున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రవీందర్ నాయక్ తెలిపారు. సేవాలాల్ ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆలయంలో సాంప్రదాయ పూజలతో జాతర ప్రారంభవుతుందన్నారు. మరుసటి రోజు ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సేవాలాల్ మహరాజ్ దర్శనం కోసం ఇతర గ్రామాల నుంచి వచ్చే భక్తులు దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

పెంబి పండితుడికి ప్రశంసా పత్రం

పెంబి, ఫిబ్రవరి 23 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైల మహాక్షేత్రంలో ఆరు రోజుల పాటు మహా కుంబాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న పెంబి మండల కేంద్రానికి చెందిన శ్రీ శివ శ్రీ వీరశైవ ఆగమ పండితులు వెన్నెల ఆకాశ్ శుక్రవారం శ్రీశ్రీ జగద్గురు చెన్న సిద్ధరామ పండితుల చేతుల మీదుగా ప్రశాంసా పత్రం అందుకున్నారు. కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

25న ప్రవేశ పరీక్ష

సోన్, ఫిబ్రవరి 23 : సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాలలో ప్రవేశాల కోసం ఈ విద్యా సంవత్సరానికిగాను రెండో లెవల్ స్క్రీనింగ్ టెస్ట్ ప్రవేశ పరీక్షను ఈ నెల 25న నిర్వహిస్తున్నట్లు లెఫ్ట్ పోచంపాడ్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రేమలత తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరానికిగాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఈ పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని, హాల్ టిక్కెట్లు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 23 : పట్టణంలోని పెన్షనర్ల భవనంలో శుక్రవారం విశ్రాంత ఉద్యోగలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన గ్లోబల్ కంటి దవాఖాన ఆధ్వర్యంలో వైద్యులు పెన్షనర్లకు కంటి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందించారు. కంటి జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లింగన్న, ఉద్యోగులు ఉన్నారు.

కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభం

పెంబి, ఫిబ్రవరి 23 : హైదరాబాద్ టైగర్ కంజర్వేషన్ సొసైటీ (హెచ్‌ఐటీఐసీఓఎస్) ఆధ్వర్యంలో కోశగుట్టలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఎఫ్ఆర్వో రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన మహిళలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో ప్రతాప్ నాయక్, అటవీ సిబ్బంది వెంకటేశ్, రమేశ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కుంటాల, ఫిబ్రవరి 23 : మండలంలోని అందకూర్, ఓలా గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ సీసీ రోడ్డు పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. జడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, మాజీ ఎంపీపీ రామచందర్ రెడ్డి, నాయకులు ఓం ప్రకాశ్ లడ్డ, శంకర్ చంద్రే, మోతీలాల్, ఖలీం, మగ్గిడి దిగంబర్, మహేశ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర

ముథోల్, ఫిబ్రవరి 23 : మండలంలోని ఎడ్‌బిడ్ తండాలో సమ్మక్క–సారలమ్మ జాతర కొనసాగుతున్నది. భక్తులు శుక్రవారం దేవతలకు ఒడి బియ్యంతో పాటు నిలువెత్తు బంగారం (బెల్లం), బోనాలు సమర్పించారు. మేకలను బలిచ్చి, మొక్కులు తీర్చుకున్నారు. సమ్మక్క–సారలమ్మ దర్శనం కోసం భక్తులు ఉదయం నుండే బారులు తీరారు.

ఒకరి ఆత్మహత్య

సోన్, ఫిబ్రవరి 23 : సోన్ మండలంలోని న్యూవెల్మల్ గ్రామానికి చెందిన అల్లకొండ సంతోష్ (47) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ సంతోషం రవీందర్ తెలిపారు. సంతోష్ కొద్ది రోజులుగా మద్యానికి బానిసై, ఏ పనీ చేయకుండా తిరుగుతున్నాడు. ఇటీవల తన కూతురి వివాహం చేయగా, పని చేయకపోతే ఎలా అని భార్య మందలించింది. మనస్థాపం చెందిన సంతోష్ పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు నిర్మల్ ఏరియా దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు సంతోష మృతి చెందాడని నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

ముథోల్, ఫిబ్రవరి 23 : ముథోల్‌లో శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే రోజుల్లో మెరుగైన విద్యుత్ సరఫరా అందించడంలో భాగంగా విద్యుత్ వైర్లు, స్తంభాలు, మరమ్మతుల కారణంగా అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

కుభీర్, ఫిబ్రవరి 23 : మండలంలోని చాత, వీరేగాంవ్ గ్రామాలలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆదేశాల మేరకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.9 లక్షలలో చేపట్టిన సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్ పనులను శుక్రవారం మండల నాయకులు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమాల్లో ఏశాల దత్తాత్రి, ఎన్నీల నాగేందర్, గాజుల లింబాద్రి, డాక్టర్ పోశెట్టి, మాజీ సర్పంచ్ సింధే అనిల్ పటేల్, దార్కోజీ ముత్యం, గణేశ్ కులకర్ణి, శ్రీనివాస్, విలాస్ తదితరులు పాల్గొన్నారు.